ఆన్‌లైన్ చేస్తేనే.. సన్నాలకు బోనస్

ఈనెల 10తో ముగియనున్న గడువు

లోకేశ్వరం మండలంలో సాగులో సన్నరకం వరి

లోకేశ్వరం, న్యూస్‌టుడే: వరిలో సన్నరకాలు సాగు చేసిన రైతులు ప్రభుత్వం అందజేసే క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలంటే ముందుగా సాగు వివరాలను నమోదు చేయించుకోవాలి. దీనికి ప్రభుత్వం సెప్టెంబర్ 10వ తేదీని చివరి గడువుగా ప్రకటించింది. సన్నాలు సాగు చేసిన రైతుల్లో ఇప్పటివరకు జిల్లాలో చాలా తక్కువ మంది మాత్రమే నమోదు చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఏడాది వానాకాలంలో జిల్లా మొత్తంగా 1.40 లక్షల మంది రైతులున్నారు. అందులో 1,37,657 ఎకరాల్లో వరి సాగు అయ్యింది. అందులో దొడ్డురకం 39,849 ఎకరాలు, సన్నరకాలు 97,807 ఎకరాలు సాగైనట్లు అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు.

☛ ప్రభుత్వం ఏడు రకాలు (ఆర్‌ఎన్‌ఆర్ 15048, తెలంగాణ సోనా), బీపీటీ 5204(సాంబ మసూరి), కేఎన్ఎం 1638(కూనారం వరి-2), జైశ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44(సిద్ది, వరంగల్ సన్నాలు), కేఎన్ఎం 7715 సాగు చేసిన వారికి మాత్రమే ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని వానాకాలం ఆరంభంలోనే ప్రకటించింది.

నమోదు ఇలా..

☛ నిర్దేశించిన ఏడు రకాలు సాగు చేసిన రైతులు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద విత్తన రసీదు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని వెళితే ఏఈవో 'సీడ్ సేల్స్ మేనేజ్‌మెంట్ యాప్'లో నమోదు చేస్తారు.

☛ డీలర్ల వద్ద కాకుండా రైతులు సొంతంగా విత్తనాలు నిల్వ చేసుకున్నా, ఇతర రైతుల వద్ద తీసుకున్నా వారు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకుని ఏఈఓ వద్దకు వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి.

☛ ఒకవేళ పొరుగు జిల్లాల్లోని డీలర్ల వద్ద కొనుగోలు చేసిన వారు సంబంధిత రసీదు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వెళితే అక్కడ ఆయన యాప్‌లో నమోదు చేస్తారు. లేదంటే ఆయన లాగిన్ తెలుసుకుని ఇక్కడి ఏఈవో ద్వారా కూడా నమోదు చేయించుకోవచ్చు.

☛ ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల సన్నాలు సాగు చేసిన ప్రతి రైతు ఆన్‌లైన్‌లో తమ వివరాలను తప్పకుండా నమోదు చేయించుకోవాలి. నమోదైన వివరాలు మాత్రమే పౌరసరఫరాల శాఖకు నేరుగా వెళతాయని, వాటి ఆధారంగానే ప్రభుత్వం బోనస్ చెల్లించే అవకాశముందని జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి సుజాత తెలిపారు.

లబ్ధిదారుల వివరాలు నమోదు

ఖానాపూర్: ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల వివరాలను 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'లో నమోదు చేసే ప్రక్రియను సోమవారం ప్రారంభించారు. మొత్తం 400 మంది లబ్ధిదారుల వివరాలను పీఎంఏవైలో నమోదు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.సుందర్‌సింగ్, హౌసింగ్ ఏఈ గౌస్ తెలిపారు. వివరాలు నమోదు చేయించుకునేందుకు పుర కార్యాలయానికి లబ్ధిదారులు భారీగా తరలివచ్చారు.

విహారయాత్ర విషాదాంతం..

అదుపుతప్పిన జీపు.. నలుగురి మృతి

భైంసా, కుభీరు, న్యూస్‌టుడే: పవిత్ర శ్రావణ సోమవారం.. శివుడి దర్శనం చేసుకొని అందరు ఆనందంగా ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. మరో అరగంటలో ఇళ్లకు చేరుకుంటామనగా మృత్యువు వారిని కబళించింది. జీపు టైరు పగిలిన శబ్దంతో అదుపు తప్పి పల్టీలు కొట్టడంతో ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఇంకొకరు ఆసుపత్రిలో కన్నుమూశారు. మరో ఏడుగురు గాయపడ్డారు. బాధితులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ ఊరిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన కుభీరు మండలం పార్డి(బి) గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సురక్షితంగా బయటపడ్డారు.

☛ ప్రమాదంలో మృతిచెందిన వారు, గాయపడిన బాధితులందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన బంధువులు కావడంతో ప్రమాద వార్త గ్రామస్థులను దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటుంబీకులు, బంధువులు రోదనలు మిన్నంటాయి.

☛ సమాచారం అందుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను, మృతుల కుటుంబీకులను పరామర్శించారు.

సంఘటనా స్థలంలో క్షతగాత్రులు

దైవ దర్శనానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు -6లో

అంగన్‌వాడీ కేంద్రాల్లో.. విద్యుత్తు వెలుగులు

సారంగాపూర్: అడెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అమర్చిన మీటరు

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: చిన్నారుల తొలి అక్షర బడి అంగన్‌వాడీ కేంద్రం. చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యకరమైన సూచనలివ్వడంతోపాటు పోషకాహారాన్ని సరఫరా చేస్తున్నారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. అలాంటిచోట్ల విద్యుత్తు సౌకర్యం లేక వారందరికీ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, టీజీఎన్‌పీడీసీఎల్ ఎలాంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా కనెక్షన్ సమకూర్చేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కేంద్రాలు విద్యుత్తు వెలుగులతో నూతన హంగులను సంతరించుకుంటున్నాయి. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్తు కష్టాలు తీరినట్లే అని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తీరిన ఇక్కట్లు..

☛ జిల్లా వ్యాప్తంగా 568 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్తు కనెక్షన్ లేదని అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 546 కేంద్రాలకు అందజేశారు. మరో 22చోట్ల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం సుమారు రూ.23లక్షలు వ్యయం ఖర్చు చేశారు.

☛ కేంద్రం ఎంత దూరంలో ఉన్నప్పటికీ అక్కడి వరకు అవసరమైన స్తంభాలు, తీగలు ఏర్పాటు చేయడంతోపాటు కొత్తగా మీటరు అందజేశారు. భవనం లోపలి వరకు అవసరమైన విద్యుద్దీకరణ పనులన్నింటినీ సంస్థనే చేపడుతుంది. దీంతో విద్యుత్తు బల్బు ఏర్పాటు చేసుకోవడమే తరవాయి.

☛ ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో పలుచోట్ల కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. వాటితోనే చిన్నారులకు భోజనం తయారు చేసి చిన్నారులు, గర్భిణులకు పంపిణీ చేస్తున్నారు. అలాంటి చోట్ల బోరుబావి ఉన్నప్పటికీ విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను సంబంధిత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అన్వేషించాల్సి వచ్చేది. అలాంటి ఇబ్బందులు ఇక దూరం అవ్వడంతో పలువురు టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారుల సంక్షేమం కోసం..

చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే అంగన్‌వాడీ కేంద్రాలకు పూర్తి స్థాయిలో ఉచితంగా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలనే సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో విజయవంతంగా నిర్వహించాం. మిగిలిన 22 చోట్ల త్వరితగతిన పునరుద్ధరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం.

ఎ.రమేశ్, విద్యుత్తు ఎస్ఈ

స్వశక్తిపై మహిళల ఆసక్తి

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రుణ లక్ష్యం సాధన దిశగా గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. బ్యాంకు అనుసంధాన, స్త్రీనిధి రుణాలు ఇప్పించడానికి, చెల్లింపులు జరపడానికి కృషి చేస్తున్నారు. ఈ వార్షిక సంవత్సరం 2026-27 లక్ష్యం నిర్దేశించగా సాధించడానికి ఏప్రిల్ నుంచి స్థానిక సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ రుణాలు అందజేయడంలో డీపీఎంలు, ఏపీఎం, సీసీ, వీవోఏలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. రుణాలు పొందిన స్వశక్తి మహిళలు ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు.

2026- 27 రుణ లక్ష్యం ఇలా..	
మండలాలు	18
స్వశక్తి సంఘాలు	10,824
రూ. కోట్లలో	500.30
అయిదు నెలల్లో సాధించిన ప్రగతి	
స్వశక్తి సంఘాలు	1695
రూ. కోట్లలో	14.84

స్వయం ఉపాధి సాధించా..

నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన మంజుల రాధాకృష్ణ స్వశక్తి సంఘం సభ్యురాలు. ఈమె వెటర్నరీ మెడికల్ దుకాణం ఏర్పాటుపై ఆసక్తిని స్థానిక వీవోఏ ద్వారా ఏపీఎం అరుణ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి బ్యాంకు అనుసంధాన రుణానికి ఎంపిక చేయడంతో రూ.2 లక్షల రుణం మంజూరైంది. దీంతో పశు మందుల దుకాణం ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నానని, క్రమంగా తప్పకుండా బ్యాంకు కిస్తీలు చెల్లిస్తున్నట్లు మంజుల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

-మంజుల, స్వశక్తి మహిళ చిట్యాల్

కుటుంబానికి ఆసరాగా..

నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల్‌కి చెందిన శ్రుతిలయ సంపద గ్రామైక్య సంఘంలోని చైతన్య స్వశక్తి సంఘం సభ్యురాలు. బ్యాంకు అనుసంధాన రుణం రూ.1.50 లక్షలు తీసుకున్నారు. గ్రామంలో కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. మహిళా సంఘంలో చేరిన తర్వాత సులభంగా రుణం అందడంతో తన కుటుంబానికి ఆర్థికంగా దోహదపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

- కిరాణా దుకాణం నిర్వహిస్తున్న శ్రుతిలయ

వంద శాతం రుణ లక్ష్యం సాధిస్తాం

నిర్ణీత గడువులోగా రుణ లక్ష్యం సాధిస్తాం. ఆ దిశగా క్షేత్రస్థాయిలో ఐకేపీ సిబ్బంది మహిళల్లో అవగాహన కల్పిస్తున్నారు. శత శాతం రుణ లక్ష్యం సాధించి ఐదోసారి రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకోవడానికి కృషి చేస్తున్నాం.

- విజయలక్ష్మి, డీఆర్డీవో, నిర్మల్ జిల్లా

ఈటీవీ-ఆదిలాబాద్

ఉమ్మడి జిల్లాలో పంటలకు వినియోగించే జీవ రసాయనాల(బయోమందుల) విక్రయం పేరిట రూ.కోట్ల అక్రమ దందా దర్జాగా నడుస్తోంది. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని రసాయన మందులతోనే గుర్తుపట్టనట్లుగా కొంత మార్పిడి చేసి జీవ/సేంద్రియ మందులని నమ్మించి విక్రయించే ప్రయత్నం జరుగుతోంది.

బయో పేరిట మాయోపాయం

● దర్జాగా అక్రమ దందా

ఆదిలాబాద్, ఉట్నూరు, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, భైంసా, మంచిర్యాల, జైపూర్, చెన్నూరు, లక్షెట్టిపేట, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, జైనూర్ కేంద్రాలుగా విచ్చలవిడిగా జరుగుతున్న నకిలీ రసాయనాల అమ్మకాల వెనక కొన్ని కంపెనీల ప్రతినిధులు, డీలర్లు, మరికొంతమంది వ్యాపారులతో కలిసి ఏర్పడిన ముఠాల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.

☛ నిబంధనల ప్రకారమైతే తెలంగాణ ఎరువుల నియంత్రణ పరిధిలోకి వచ్చిన బయో ఫర్టిలైజర్ చట్టానికి లోబడి జీవ రసాయనాలను విక్రయించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి తీసుకోవాల్సి ఉంది.

☛ తయారు చేసిన కంపెనీల వివరాలు, వాటి వినియోగంతో నేల విషపూరితం కాదనీ, మనుషులు, ఇతర జంతుజాలానికి ప్రమాదం లేదని నిరూపించేలా వ్యవసాయ విశ్వవిద్యాలయాల ల్యాబ్‌ల నివేదికలను అందుబాటులో ఉండాలి.

☛ ఇవేం లేకుండానే కొంతమంది వ్యాపారులు, కంపెనీల ప్రతినిధులు కలిసి మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ నుంచి తెచ్చే మందులతోపాటు స్థానికంగానే తయారు చేసేవి మరికొన్నింటి కలిపి రైతులకు విక్రయించే దందా నడుస్తోంది.

కరవైన నిఘా

● రెండు నెలల కిందట ఆదిలాబాద్‌లో ఓ వ్యక్తి నకిలీ బీటీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి సమీపంలో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని గోదాంలో తనిఖీ చేశారు. నకిలీవిత్తనాలతో పాటు అనుమతి లేని జీవరసాయన ఎరువులు ఉన్నట్లు తేలింది. ● నకిలీ విత్తనాలు విక్రయించిన ప్రతి ఒక్కరికీ నకిలీ జీవ రసాయనాలతో సంబంధం ఉన్నట్లు పోలీసుల దృష్టికి వెళ్లింది. ● టాస్క్‌ఫోర్స్ కమిటీల తనిఖీలు నామమాత్రం కావటంతో ఆశించిన ప్రగతి కనిపించటం లేదు. ఉమ్మడి జిల్లాలో మెజార్టీ దుకాణాల్లో రోజూ రూ.లక్షల్లో జీవ రసాయన వ్యాపారం సాగుతోంది. 'మామూలు'గా తీసుకుంటున్న వ్యవసాయ శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ● ఈ బయో ఎరువులు వాడగానే రెండు, మూడు రోజుల పాటు మొక్క ఆకుపచ్చగా కనిపిస్తుంది. కాండం పెరిగినట్లు అనిపిస్తుంది. ఆ తర్వాత మళ్లీ యథావిధిగానే ఉంటుంది.

కావాల్సిన టిక్కర్స్

బయో మందుల సీసాలపై దుకాణాదారులు కావాల్సిన పేరుతో టిక్కర్స్(లేబుల్స్)ను అతికించి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.300కు తయారు చేసే ఒక లీటర్ సీసాను ఏకంగా రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. దీని వెనక అక్రమార్కుల ఎత్తుగడ ఎలా ఉందో వెల్లడవుతోంది. మరికొంతమంది ఆన్‌లైన్‌లో రూ 15 వేల నుంచి రూ.20 వేల వరకు ప్రభుత్వ అనుమతి ఉందంటూ వెల్లడించేలా నకిలీ ల్యాబ్ పత్రాలు కొనుగోళ్లు చేసుకుంటున్నట్లు తెలిసింది.

సంచార తెగల అభ్యున్నతికి కృషి చేయాలి

నిర్మల్, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సంచార తెగల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సంచార జాతుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. సంచార జాతుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అర్హులైన వారంతా ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు. డీఆర్వో రాఠోడ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

చెట్లమాటున.. సూచికలు

చించోలి(బి) ఎక్స్ రోడ్డు వద్ద..

రహదారి నిర్వహణలో వాహనదారులకు అత్యంత ప్రధానమైనవి సూచికలు. వీటి ఆధారంగానే నూతన మార్గంలో ప్రయాణం సులభంగా సాగుతోంది. నిర్మల్-సర్‌పల్లి రోడ్డు సారంగాపూర్ మండలంలోని ప్రధాన రహదారి. ఇది మహారాష్ట్ర-తెలంగాణ అంతరాష్ట్ర రహదారిగా కూడా కొనసాగుతోంది. దీనికి ఇరువైపులా వందకు పైగా సూచికలు ఉన్నాయి. వీటిలో సింహభాగం ఏపుగా పెరిగిన చెట్టు కొమ్మలు, ఆకులతో మూసుకుపోయి కనిపించడం లేదు. సంబంధిత శాఖ అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలి.

- న్యూస్‌టుడే, సారంగాపూర్

పదవీ విరమణ శుభాకాంక్షలు

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది 31.8.2026న పదవీ విరమణ పొందిన శ్రీ గోగుర్ల శ్రీనివాస్ గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.

శ్రీమతి & శ్రీ గోగుర్ల కమల - శ్రీనివాస్, కండక్టర్, TSRTC నిర్మల్

గోగుర్ల రమేష్ కుమార్ PACS Director Beedi Company R/o. Vengwapet	గోగుర్ల రాజశేఖర్ PGT TGMS Boath R/o. Vengwapet
గోగుర్ల రమేష్ కుమార్ R/o. Vengwapet	గోగుర్ల సురేష్ బీడీ కంపెనీ R/o. Vengwapet
గోగుర్ల ధర్మేంద్ర కుమార్ Maths Lecturer, IIIT Basara R/o. Vengwapet	

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి, అందరి మన్ననలు పొంది ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది 31.08.2026 న ఉద్యోగ విరమణ పొందిన శ్రీ సాదు విజయ్‌కుమార్ గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.

శ్రీమతి & శ్రీ సాదు వీణ - విజయ్‌కుమార్
Gazetted Head Master
ZPHS Kankata, Nirmal Dist.
Cell: 94935 33075

చెల్లెళ్లు - బావలు : ఎ.శ్వేత - డా॥ ఎ.విజయ్‌గోపాల్, ఎ.వీణ - ఎ.వినయ్‌బాబు, జయజోషి - శైలేందర్ జోషి

మేనల్లుళ్లు - మేనకోడలు: సుమంత్ - సాయిచైతన్య, చాచం దివ్య - చాచం రాహుల్ గౌతమ్, దృతి ప్రియ, జోషి అనిల - సుశాంత్ జోషి, జోషి మౌనిక - సుధాంశ్ జోషి

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 40 సంగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది (31.08.2026 రోజున పదవీ విరమణ చేసిన శ్రీ జడ భీమలింగం గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. వారి భావి జీవితం సుఖమయం కావాలని మనసారా కోరుకుంటూ... అభినందనలతో...

శ్రీమతి & శ్రీ జడ భీమలింగం LFL HM - లక్ష్మి, MPPS, సత్తన్‌పల్లి, మం॥ ఖానాపూర్

శ్రీమతి&శ్రీ వి. మమత PGHM, ZPSS, Sathanpally	శ్రీ కె. కిష్టయ్య S.A, Eng, ZPSS Sathanpally	శ్రీ బి. రాజేందర్ S.A, Phy.Sci., ZPSS Sathanpally
శ్రీమతి&శ్రీ వి. కవిత S.A, Bio-Sci, ZPSS, Sathanpally	శ్రీమతి&శ్రీ ఎస్. గీతారాణి S.A. Hindi, ZPSS, Sathanpally	శ్రీమతి&శ్రీ సుజాత-ప్రేంసింగ్ S.A, Telugu, ZPSS, Santhanpally
శ్రీ యం. శ్యామకృష్ణప్రసాద్ SGT, MPPS Sathanpally	శ్రీమతి&శ్రీ బి. మౌనిక-రాజశ్రీనివాస్‌రెడ్డి (SGT) MPPS Sathanpally SA Maths Pembi	శ్రీమతి&శ్రీ వి. మౌనిక-సాయికృష్ణ SGT, MPPS, Sathanpally
శ్రీ ఎ. మారుతిస్వామి S.A., Social, Godisiryal	శ్రీ ఆర్. నరేష్‌కుమార్ S.A., Maths, Mamada	శ్రీ ఎ. రాజేశ్వర్ S.A. English, Rathnapur Kandli
శ్రీ ఎ. ప్రేమ్‌సాగర్ Ex. MEO, Khanapur	శ్రీ బి. శ్రీనివాస్ Rtd. SA (Social)	శ్రీ ఆర్. శంకర్ Rtd. SA (Maths)

AAPC ఛైర్మన్ & సభ్యులు విద్యార్థిని, విద్యార్థులు & తల్లిదండ్రులు MPPS & ZPHS, సత్తన్‌పల్లి

బాలల రక్షణకు 1098 హెల్ప్‌లైన్

ముకోనం

ప్రస్తుత సమాజంలో పిల్లలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పోక్సో కేసులు నమోదవుతున్నాయి. బాల్య వివాహాలు జరుగుతున్నాయి. బడిలో ఉండాల్సిన పిల్లలు పనిలో ఉంటున్నారు. ఇలా అనేక రకాలుగా బాలలు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నారు. ఇలాంటి తరుణంలో బాలలకు రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రత్యేకమైన 1098 హెల్ప్‌లైన్ నంబరును అందుబాటులో ఉంచింది. ఇది పూర్తిగా ఉచితం. 24 గంటలు పని చేస్తుంది. కాల్ చేసిన వారి పేర్లు అత్యంత గోప్యంగా ఉంచుతారు.

● కాల్ అందిన 60 నిమిషాల లోపు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది చేరుకుంటారు.

● పోలీసులు, బాలల సంక్షేమ సమితి ప్రతినిధుల సహాయంతో పిల్లలను సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు.

● అవసరమైతే వైద్యం, వసతి కల్పిస్తారు. కౌన్సెలింగ్ నిర్వహించి పునరావాసం కల్పిస్తారు.

ఎలా పని చేస్తుందంటే

✤ హోటళ్లు, దుకాణాలు, ఇళ్లల్లో పనులు చేస్తున్న పిల్లలను రక్షించడానికి ✤ 18 ఏళ్లలోపు బాలికలకు బలవంతంగా పెళ్లిళ్లు చేస్తుంటే ఆపడానికి ✤ ఇళ్లల్లో, బడుల్లో, బయట లైంగిక వేధింపులకు, శారీరక హింసకు గురవుతున్న పిల్లల కోసం ✤ తల్లిదండ్రులు లేనివారు, ఇళ్లు వదిలి వచ్చేసినవారు, రోడ్లపై యాచక వృత్తి చేసే బాలల కోసం ✤ అక్రమ రవాణాకు, విక్రయానికి గురవుతున్న పిల్లల రక్షణ కోసం

- న్యూస్‌టుడే, భుక్తాపూర్

కలల గూడు.. సాకారమయ్యేదెన్నడో!

పంపిణీలో జాప్యం.. లబ్ధిదారుల్లో ఆందోళన

నిర్మల్ సమీపంలో పంపిణీ సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లు

నిర్మల్, న్యూస్‌టుడే : గత భారాస ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ జరగకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా.. అధికారులు ఇళ్లు కేటాయించడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో 3,566 రెండు పడక గదుల ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారు. ఇందులో 2,834 ఇళ్లు లబ్ధిదారులకు అందజేశారు. మరో 732 ఇళ్లు నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్నాయి. గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు కేటాయిస్తారా.. కొత్తవారికి అందజేస్తారా.. అనే ఆందోళనలో లబ్ధిదారులన్నారు.

మరమ్మతులు అవసరం..

నిర్మల్ పట్టణ శివారులో, మిగతా మండలాల్లో నిర్మించిన వాటిలో పంపిణీ జరగలేదు. కొన్ని చోట్ల తలుపులు, కిటికీలు పగలగొట్టారు. మరికొన్ని చోట్ల స్థానికంగా ఉన్న పేదలు అందులో ఉంటున్నారు. ధ్వంసమైన ఇళ్ల మరమ్మతులు, ఇతరత్రా కనీస వసతులు కల్పించేందుకు నిధులు మంజూరైనా మరమ్మతులు చేపట్టడం లేదు.

ఇదీ పరిస్థితి..

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన చోట పేదలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇళ్లు తక్కువగా ఉండటంతో లబ్ధిదారుల ఎంపిక విషయంలో సందిగ్ధం ఏర్పడింది. దీంతో పంపిణీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. నిర్మల్ పట్టణం సిద్ధాపూర్ సమీపంలోని కౌట్ల(కె) గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపునకు సంబంధించి లక్కీడ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసినా.. ఇప్పటికీ పంపిణీ చేయలేదు.

● 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ చేయడానికి అన్నీ ఏర్పాట్లు చేసిన తర్వాత శాసనసభ ఎన్నికల కోడ్ వచ్చింది. అప్పటి ప్రజాప్రతినిధులు ఓడిపోవడంతో ఆ జాబితాలు ప్రస్తుత అధికారులు ధ్రువీకరించడం లేదు. మరోసారి వాటిని పరిశీలించి అర్హులైన వారికి ఇళ్లు కేటాయిస్తారా.. కొత్త వారికి ఇస్తారా తెలియడం లేదు.



వీరంతా నిరుపేదలు. రోజంతా కూలీ పనులు చేస్తూ అద్దె ఇళ్లల్లో నివసిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం నిర్మల్ పట్టణం సిద్ధాపూర్ సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్లు కేటాయించడానికి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల టోకెన్ నంబర్లు ఇచ్చారు. ఇళ్ల నిర్మాణ పనులు ఆగిపోయాయి. తమకు టోకెన్ ఇచ్చినప్పటికీ ఇళ్లు కేటాయిస్తారో లేదోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరేట్ ప్రజావాణిలో అర్జీలు సమర్పించారు.

NIDHI B.Sc NURSING COLLEGE
Narendra Multi Speciality Hospital, Shivaji Chowk, Nirmal
WANTED: PRINCIPAL & TEACHING FACULTY
QUALIFICATION
1. M.Sc. NURSING REQUIRED (2)
2. B.Sc NURSING REQUIRED (4)
COURSES OFFERED:
1. B.Sc NURSING 2. GNM NURSING
Contact: 9247010111, 7207654011
Venue: NIDHI GNM NURSING COLLEGE
Beside Chillis Restaurant, Shivaji Chowk, Nirmal
Date: 03-09-2026, Time: 10.00 AM To 4:00 PM

నమూనా ప్రకటన

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింటుయగు శ్రీ .... వ. .... నివాసంగా శ్రీ .... వారికి చెందినటువంటి గృహము ఇంటి నెం. మరియు ఖాళీ జాగా, ఈ క్రింది హద్దులు గల ఉత్తరం : ఇతరుల ఖాళీ జాగా, దక్షిణం : 20 ఫీట్ల రోడ్డు, తూర్పు: ఇతరుల ఖాళీ జాగా, పడమట: .... గారి ఇల్లు, పట్టణంలో గల దానిని కొనడానికి అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. మరియు అడ్వాన్సు కూడా ఇచ్చియున్నారు. ఇట్టి విషయంగా ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న ఎడల వారం రోజులలోగా సాక్ష్యములతో సహా నన్ను సంప్రదించగలరు. ఆ తరువాత వచ్చే ఎటువంటి క్లయిమ్‌లు నా క్లయింటును బైండ్ చేయజాలవు.

సం/-

విజ్ఞతగల నిర్ణయం. వివాదాలకు అతీతం.

25% డిస్కౌంట్ కలదు

లక్షల విలువైన స్థిరాస్తిని కొనేముందు సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం. 'ఈనాడు'లో బహిరంగ ప్రకటన ఇవ్వడం ఎంతో సులభం.

GST 5% Applicable

వివరాలకు: 80087 09949, 80087 09960
ఆదిలాబాద్: 91214 49286, నిర్మల్: 80087 09961, భైంసా: 80087 09957
మంచిర్యాల: 80087 09946, కుమురంభీం: 91549 92560

రేపు ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు

నిర్మల్ అర్బన్: నిర్మల్‌లోని సహస్ర బాక్సింగ్ అకాడమీలో పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం అండర్-14 బాలురు, అండర్-17 బాలబాలికల జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని డీఈవో డి.భోజన్న, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రాఠోడ్ లక్ష్మణ్ తెలిపారు. క్రీడాకారులు పాఠశాల నుంచి బోనఫైడ్, జనన ధ్రువపత్రం, గతేడాది ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో ఉదయం 9గంటలకు హాజరుకావాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ క్రీడాకారులు బాలబాలికలు ముగ్గురు చొప్పున పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ స్వామి 99666 77105 నంబరును సంప్రదించాలని సూచించారు.

రైతేరాజు 6లో

సాధారణం.. పుర సమావేశం

భైంసా, న్యూస్‌టుడే : పురపాలక కార్యాలయంలో సోమవారం ఛైర్మన్ తూమొల్ల దత్తాత్రి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాధారణంగా ముగిసింది. అభివృద్ధికి ప్రతిపాదించిన 13 పనులను సభ్యులు ఆమోదించారు. 6వ వార్డులోని ఏపీనగర్ ప్రభుత్వ పాఠశాలకు అక్కడి పార్కులోని 15గుంటల స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదన చేయగా సభ్యులు అంగీకారం తెలిపారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా పోలీసుల కోరిక మేరకు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు రూ.55లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు, రూ.20లక్షలతో గణేశ్ ఉత్సవాల నిర్వహణ, డిగ్రీ కళాశాల, సుద్దవాగు సమీపంలోని శివాలయంలో విద్యుత్తు పనులకు రూ.5లక్షల చొప్పున వెచ్చించేందుకు సభ్యులు తీర్మానించారు. 12వ వార్డులో బస్తీ దవాఖానా ఏర్పాటుకు ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని సభ్యులు సమావేశంలో చర్చకు తీసుకొచ్చారు. దీనికి సంబంధిత అధికారి వివరణ ఇచ్చారు. కమిషనర్ ఎం. లింగయ్య, డీఈఈ సంతోశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురహరి, మేనేజరు గౌరీశ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 40 సం॥రాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది 31.08.2026 రోజున పదవీ విరమణ చేసిన శ్రీ జడ భీమలింగం గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు. వారి భావి జీవితం సుఖమయం కావాలని మనసారా కోరుకుంటూ... అభినందనలతో...

శ్రీమతి & శ్రీ జడ భీమలింగం - లక్ష్మి, LFL HM, MPPS సత్తన్‌పల్లి, మం॥ ఖానాపూర్ R/o. పెద్దబెల్లాల్

		V. రమేష్ PGHM, ZPHS అంబారిపేట్	V. మునిందర్ రాజు PGHM, ZPHS సుర్జాపూర్
D. శ్రీనివాస్ SA (Social) ZPHS సుర్జాపూర్	P. సతీష్ SA (Phy. Sci.) ZPHS సుర్జాపూర్	S. బాలాజీ SA (Phy. Sci.) ZPHS లింగాపూర్	A. విశ్వనాథ్‌రెడ్డి SA (Phy. Sci.) ZPHS లింగాపూర్
D. రాజన్న SA (Phy. Sci.) MPUPS కల్లెడ	K. ప్రతాప్‌సింగ్ (SA Maths) ZPHS ఎడ్‌బిడ్	J. నెహూ LFL HM MPPS పాత ఎల్లాపూర్	K. ప్రవీణ్‌కుమార్ LFL HM MPPS రాజూర
A. వెంకటరమణగౌడ్ LPT ZPHS లింగాపూర్	K. రాజేశ్వర్ LPT ZPHS పాత మద్దిపడగ	S. లక్ష్మీనర్సయ్య LPT ZPHS అంబారిపేట్	D. రమేష్ SGT MPPS తుమ్మగూడెం
K. వెంకటేషం SGT MPUPS ఉడుంపూర్	B. చిన్నయ్య SGT MPPS ధర్మాజిపేట్ (H.W)	K. లావణ్య SGT MPPS ధర్మాజిపేట్ (H.W)	S. ప్రవళిక SGT MPPS ధర్మాజిపేట్
T. వనిత, SGT MPPS నర్సాపూర్	T. గంగాధర్, SGT MPPS గాంధీనగర్ (T)	P.శ్రీనివాస్ SGT MPPS అంబేడ్కర్‌నగర్, ఖానాపూర్	B.గోవింద్‌నాయక్ SGT, AHS Boys, ఖానాపూర్
S.రాజేశ్వర్ SGT MPPS మస్కాపూర్	P.మురళీధర్ SGT, MPPS తర్లాపాడ్ (న్యూ)	T.గేయలత SGT MPPS రాజీవ్‌నగర్, ఖానాపూర్	D.నర్సయ్య SGT MPPS సుర్జాపూర్ (K.W)
S.సునీల్‌కుమార్ SGT MPPS పెద్దుర్ (H.W)	S.రాజేశ్వర్ SGT MPPS మొర్రిగూడ	B.ఆశన్న Retd. టీచర్, సత్తన్‌పల్లి	M.రాజశంకర్ Retd. టీచర్, ఖానాపూర్
B.నారాయణ Retd. టీచర్, ఖానాపూర్	P.బక్కన్న Retd. టీచర్, ఖానాపూర్	C.సత్తయ్య Retd. టీచర్, ఖానాపూర్	P.రమేష్ గణేష్ జిరాక్స్, ఖానాపూర్
G. రమేష్, SGT MPUPS కల్లెడ		D. సుమలత, SGT MPUPS కల్లెడ	

(c) eenadu

నువ్వు.. ప్రయోజనం బాగు

వానాకాలం సాగు చేస్తే లాభాలు

మంచిర్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: వానాకాలంలో ఆరుతడి పంటగా నువ్వు సాగు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని నేలలు ఈ పంటకు అనుకూలమని.. దీనిని సాగు చేస్తే తక్కువ నీటితో గిట్టుబాటు ధర పొందవచ్చని వ్యవసాయ అధికారి అంజలికుమార్ వెల్లడించారు. వర్షాభావం వల్ల ఏ పంటలు సాగు చేయకపోతే త్వరగా వీటిని సాగు చేసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందే అవకాశముంది. ఇది 90 రోజుల పంట కావడంతో పాటు ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుంది.

నువ్వు పంట

సస్యరక్షణ చర్యలు ఇలా..

పేనుబంక : పంట వేసిన 25 రోజుల్లో ఈ పురుగు ఆశిస్తుంది. ఇది ఆశించిన చోట ఆకుల నుంచి తేనెలాంటి జిగురు పదార్థం విడుదల కావడం వల్ల ఆ పరిసరాల్లో చీమలు వస్తాయి. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీ లీటర్ల లేదా ఎసిఫేట్ 1 గ్రా.లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

రైతేరాజు

తామర పురుగులు, పచ్చదోమ : ఆకుల అడుగు భాగాన చేరి ఆకుల నుంచి రసాన్ని పీల్చివేస్తాయి. ఆకులు ముడుచుకుని పాలిపోయి తర్వాతి దశలో ఎండిపోతాయి. తెల్లనల్లి ఆశిస్తే ముదురు ఆకుపచ్చ రంగుకు మారి ఈనెలు పొడవుగా కిందకు సాగి ముడుచుకుపోతాయి. నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తెల్లనల్లి నివారణకు డైకోఫాల్ 5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- వీటితో పాటు ఆకుముడత, కాయతొలిచే పురుగు, కోడు ఈగ, వేరుకుళ్లు, కాండం తెగుళ్లు, ఆకుమచ్చ, వెర్రి, బూడిద తెగులు వచ్చే అవకాశముంది. నివారణకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు వాడాలి.
- పంట పసుపు రంగులోకి రాగానే కోసి కట్టలుగా కట్టి కిందకు వేలాడదీసి ఉంచాలి. వారం రోజులు ఎండిన తర్వాత నూర్పిడి చేయాలి. గింజలను 8 శాతం వరకు తేమ వచ్చే వరకు ఆరబెట్టి సంచుల్లో నిల్వ చేసుకోవచ్చు.

- **నేలల రకం:** తేలికైన నేలలు శ్రేష్ఠం. నీరు నిలిచే ఉప్పు, క్షార గుణాలు కలిగిన నేలలు పనికి రావు. నేలను 2 నుంచి 4 సార్లు మెత్తగా దున్ని రెండు సార్లు గుంటుకతో చదును చేసుకోవాలి. ఎకరాకు 2.5 కిలోల విత్తనాన్ని వేయాలి.
- **విత్తే పద్ధతి:** వరుసల మధ్య దూరం 30 సెం.మీ, మొక్కల మధ్య 15 సెంటీమీటర్లు ఉండేలా చూసుకోవాలి.
- **రకాలు:** శ్వేత, హిమ(జేసీఎస్ 9456), రాజేశ్వరి, చందన, గౌరి, జేసీఎస్ 1020 అనుకూలం. కిలో విత్తనానికి 3 గ్రాముల మాంకోజెబ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.
- **ఎరువులు:** నత్రజని 25 కిలోలు(55 కిలోల యూరియా), భాస్వరం 8 కిలోలు(50 కిలోల సూపర్ పాస్పేట్), పొటాష్ 8 కిలోలు(14 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి.
- **నీటి యాజమాన్యం:** విత్తిన వెంటనే పలుచటి తడి ఇవ్వాలి. తేమ ఎక్కువగా ఉండటం వల్ల మొక్కలు శాఖీయోత్పత్తి జరిగి ఆకులు, కొమ్మలు బాగా పెరిగి పూత, కాయ రాలుకుంది ఉంటుంది.
- **కలుపు నివారణకు:** పెండిమిథాలిన్ ఎకరాకు ఒక లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వంకాయ.. లాభాలు తెచ్చెనయ్యా

సిరికొండ, న్యూస్‌టుడే: సంప్రదాయ పంటలు సోయా, పత్తితో నష్టాలు రావడంతో కూరగాయల సాగు వైపు మళ్లారు. సిరికొండ మండలం రాంపూర్(బి) గ్రామానికి చెందిన రైతు చెండె భావురావు వంకాయ సాగుతో మంచి లాభాలు ఆర్జిస్తున్నారు. రెండేళ్లుగా రెండెకరాల్లో వంకాయ సాగు చేస్తున్న ఆయనకు దిగుబడి ఆశాజనకంగా వస్తోంది. మూడు నెలల కిందట సాగుచేసిన పంటకు మందుల పిచికారీ, కూలీలు, రవాణా, ఇతర ఖర్చులకు సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారు. ఇప్పటి వరకు పంట విక్రయాల ద్వారా రూ.3లక్షల వరకు ఆదాయం వచ్చిందని రైతు భావురావు తెలిపారు. రెండు నెలల పాటు పంట దిగుబడి వచ్చే అవకాశం ఉండటంతో మరో రూ.2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రైతు భావురావు చేనులో వంకాయ పంట

ఆదర్శం

- రెండేళ్లుగా వంకాయ సాగు చేస్తూ మంచి దిగుబడి సాధిస్తున్నారు. తక్కువ వ్యవధిలో పంట చేతికొచ్చింది. వారానికి రెండు సార్లు తెంపి మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇచ్చోడ, ఆదిలాబాద్ మార్కెట్‌లకు వంకాయలు తీసుకెళ్తున్నారు. ఒక్కసారి తెంపినప్పుడు 30 బుట్టలు వంకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నట్లు రైతు తెలిపారు. ప్రస్తుతం ఒక్కో బుట్టకు రూ.600 ధర పలుకుతోందని చెప్పారు.

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

డా.పి.సాధ్వి, శాస్త్రవేత్త
బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి
చరవాణి సంఖ్య : 93811 81253

? ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేసుకోవచ్చు? **- రమేష్, బెల్లంపల్లి**

✓: నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేసుకోవచ్చు. నువ్వులు, అలసంద, ఉలవలు, కూరగాయలను సాగు చేసుకోవచ్చు.

? : వరిపంటలో ఆకుముడత పురుగు సోకింది. నివారణ ఎలా? **- వెంకటేష్, నెన్నెల**

✓: పురుగు ఉద్ధృతి గమనిస్తే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లేదా ఫ్లూబెండమైడ్ 0.1 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాండం తొలుచు పురుగు సమస్య ఉన్న ప్రాంతాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలి.

- న్యూస్‌టుడే, బెల్లంపల్లి పట్టణం

గొర్రెలకు నీలి నాలుక ముప్పు

మీకు తెలుసా?

వర్షాకాలం కావడంతో గొర్రెలకు నీలి నాలుక వ్యాధి ప్రబలే అవకాశం ఉంటుందని దీని పట్ల పెంపకందారులు జాగ్రత్తగా ఉండాలని మండల పశువైద్యాధికారి డా.రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల వ్యాధికి ఎక్కువగా గురవుతాయని వెల్లడించారు. వ్యాధి సోకిన పది రోజులకు లక్షణాలు బయటపడతాయి. వ్యాధి సోకితే జీవాలు నీరసంగా కనిపిస్తాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడతాయి. పాకలను శుభ్రంగా ఉంచాలి. పాక దగ్గర నీరు నిలవకుండా చూడాలి. దోమలు, ఇతర కీటకాల బారిన పడకుండా ఏర్పాట్లు చేసుకోవాలి. సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య వేపాకు లేదా కలబందను కాల్చి మంద లేదా పాక దగ్గర పొగ వేయడం ద్వారా కీటకాల బెడదను తగ్గించవచ్చు. అనారోగ్యానికి గురైన జీవాలను మంద నుంచి వేరు చేసి చికిత్స చేయించాలి. లేకుంటే మిగతా జీవాలకు వ్యాధి సోకే అవకాశముంటుంది. **- న్యూస్‌టుడే, దండేపల్లి**

సమావేశం నుంచి బయటకు వస్తున్న ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లతో భాజపా కౌన్సిలర్లు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కాంగ్రెస్, భారాస, ఎంఐఎం కౌన్సిలర్లతో పుర ఛైర్‌పర్సన్ బండారి అనూష

ఉత్కంఠ నడుమ కోఆప్షన్ ఎన్నిక మరోసారి వాయిదా

ఫలించిన కూటమి ఎత్తుగడ

ఆదిలాబాద్ పట్టణం, ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఉత్కంఠ నడుమ ఆదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. ముందుగా అనుకున్నట్లుగా కూటమి నేతలు వేసిన ఎత్తుగడ ఫలించినట్లు తెలుస్తోంది. గుర్రుగా ఉన్న భాజపా నేతలు ఈ విషయంపై కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

స్వతంత్రుల మద్దతుతో సరిపడా సంఖ్యాబలం ఉండటంతో భాజపా మొదటినుంచి తమదే విజయమని నమ్మకంతో ఉంది. ఇటు కూటమిగా ఏర్పడిన కాంగ్రెస్, భారాస, ఎంఐఎంకు చెందిన ముఖ్యనేతలు వాయిదా వేసేందుకు వ్యూహరచన చేస్తూ రావడం.. సమావేశం జరిగేలా భాజపా అధికారులపై ఒత్తిడి తీసుకు రావడంతోనే ఎన్నికకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. చివరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి జోక్యం చేసుకొని అధికారులకు సూచనలిచ్చారనే ప్రచారం రాజకీయపరంగా వేడిపుట్టిచ్చింది.

40 నిమిషాలపాటు రగడ

మున్సిపల్ కార్యాలయంలో సమావేశం సరిగ్గా 3 గంటలకు ప్రారంభమైన వెంటనే కూటమి కౌన్సిలర్లు గళమెత్తారు. అభివృద్ధిపై ధ్యాస ఎందుకు లేదని భూకబ్జాలపై చర్చించాలని పట్టుబట్టారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై ఆరోపణలు సంధించారు. కూటమి కౌన్సిలర్లందరూ పోడియం వద్దకు దూసుకెళ్లడంతో అక్కడ రగడ నెలకొంది. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఛైర్‌పర్సన్ అనూష, పుర కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ వద్ద డిమాండ్ చేశారు. గతంలోనే భాజపా తాత్కాలిక ఛైర్‌పర్సన్‌ను కూర్చోబెట్టి ఎన్నిక చేపట్టాక మళ్లీ ఎన్నిక అని ఎందుకని అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలా దాదాపు 40 నిమిషాలపాటు సభ్యుల నినాదాలతో దద్దరిల్లింది. చివరకు ఛైర్‌పర్సన్ సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో భాజపా ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఇతర కౌన్సిలర్లు కలిసి తాము బలపర్చిన నలుగురు కోఆప్షన్ సభ్యుల పేర్లతో పుర కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం పుర కార్యాలయ ప్రాంగణంలో కూటమి కౌన్సిలర్లు భూకబ్జాలపై ప్లకార్డులు ప్రదర్శించారు. భాజపా కూటమి నేతలు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. 51 మంది సభ్యుల్లో సమావేశానికి ఒక కాంగ్రెస్, ఒక ఎంఐఎం కౌన్సిలర్ గైర్హాజరయ్యారు. డీఎస్పీ జీవన్‌రెడ్డి, వన్‌టౌన్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్లు సునిల్, నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

శాంతిభద్రతల దృష్ట్యా..

ముందుగా అభివృద్ధి, భూకబ్జాపై చర్చించి ఆ తరువాత కోఆప్షన్ ఎన్నిక నిర్వహించాలని తోటి సభ్యులు పట్టుబట్టారు. సమావేశం సజావుగా జరగాలని వారికి సూచించాం. సభ్యులు మాత్రం ప్రజల కోసం కూర్చున్నాం.. తొలుత ప్రజా సమస్యలపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. గందరగోళం నెలకొనడంతో అక్కడ సమావేశం నిర్వహించే వాతావరణం కనిపించలేదు. అందుకనే శాంతి భద్రతల దృష్ట్యా వాయిదా వేశాం. **- బండారి అనూష, ఛైర్‌పర్సన్**

కుట్ర పూరితంగానే..

సమస్యలను గత సమావేశాల్లో ఎందుకు ప్రస్తావించలేదు. భాజపాకు 27 మంది సంఖ్యాబలం ఉండడంతోనే కుట్రపూరితంగా వాయిదా వేశారు. మూడు పార్టీలు ఒక్కటయ్యాయి. మాజీ మంత్రి జోగురామన్న కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి ఈ తతంగం నడిపించారు. రామన్న పదేళ్ల హయాంలో మున్సిపాల్టీలో జరిగిన అక్రమాలపై కోర్టుకు ఆధారాలు ఇస్తాం. ఎన్నిక వాయిదాపై న్యాయం కోసం కోర్టుకు వీడియో సమర్పిస్తాం. **- ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

తూము సాయిలు

ఆవుల గంగాధర్

తులసీరాం

తూము గౌరబాయి

దైవ దర్శనానికి వెళ్లి.. తిరిగిరాని లోకాలకు

కుభీరు, న్యూస్‌టుడే: దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జీపు ముందు టైరు పేలి వాహనం బోల్తా పడడంతో కుభీరు మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలైన ఘటన మహారాష్ట్రలోని తోటంబ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణమాస సోమవారాన్ని పురస్కరించుకొని పార్డి(బి)కి చెందిన పదిమంది కలిసి ఒక జీపులో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం సమీపంలోని కైలాస్‌టేక్డి(శివాలయం) దేవాలయానికి దర్శనం కోసం వెళ్లారు. అక్కడి నుంచి మహారాష్ట్రలోని సాసర్‌కుండ్ వద్ద ఉన్న శివాలయాన్ని దర్శించుకొని తిరిగి వస్తుండగా.. మహారాష్ట్రలోని తోటంబ సమీపంలో జీపు ముందు టైరు పేలి అదుపుతప్పి వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో తూము సాయిలు(60), తూము గౌరబాయి(62), ఆవుల గంగాధర్(61) అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు క్షతగాత్రులను భైంసా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వాహన చోదకుడు దాహెగాం తులసీరాం(26) మృతిచెందారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నియంత్రికల దొంగల ముఠా అరెస్టు

250 కేజీల రాగి తీగ, నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం

నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ సాయికిరణ్, పక్కన సీఐలు

భైంసా, న్యూస్‌టుడే : భైంసా డివిజన్‌లో విద్యుత్తు నియంత్రికలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడిన ముఠాను ముథోల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం పట్టణ ఠాణాలో నిందితులను ప్రవేశపెట్టిన ఏఎస్పీ సాయికిరణ్ వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన షెడికే గణేశ్, గంటల్‌వాడ్ సాయినాథ్(ఎలక్ట్రీషియన్), నక్కల్‌వాడ్ గణేశ్, రత్నెల్లి గజానంద్, ఘాగ్రే దీపక్, భైంసా పట్టణానికి చెందిన పిట్లొల్ల పోశెట్టి(ఎలక్ట్రీషియన్)తోపాటు ఓ మైనర్ బాలుడు జల్సాల కోసం ఎనిమిది నెలలుగా డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం చేసి అందులోని రాగి తీగలు దొంగలించారు. వీరిపై ముథోల్, తానూరు, కుబీరు, బాసర, కుంటాల, భైంసా పట్టణం, గ్రామీణ ఠాణాల్లో 33కేసులు నమోదయ్యాయి. ఎస్పీ డా.జి.జానకి షర్మిల నేతృత్వంలో నియంత్రికల దొంగలను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ముథోల్ పోలీసులు ఏడుగురిని పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకొన్నారు. వారి నుంచి 250కేజీల రాగి తీగలు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఏడు చరవాణులు, దొంగతనాలు వినియోగించిన కటింగ్ ప్లేయర్, దబ్బనం ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకున్న ముథోల్, బాసర సీఐలు రవీందర్ నాయక్, దీపక్, ముథోల్, తానూరు ఎస్సైలు బి.పెర్సిస్, షేక్ జుబేర్, ఏఎస్సై నర్సింగ్ భాను, సిబ్బంది రాజేందర్, అమర్‌నాథ్, పోతన్న, గజేందర్, వెంకటసాయి, నరేంద్రచారి, గగన్, సందీప్, వెంకట్‌రావును ఏఎస్పీ అభినందించారు.

అటవీ ప్రాంతంలో విరివిగా పెరిగిన పుట్ట గొడుగులు

సహ్యాద్రిపై ‘సహజ’ పుట్ట గొడుగులు

సారంగాపూర్, న్యూస్‌టుడే : ఎక్కువ పోషకాలుండే పుట్టగొడుగులు తినడానికి చాలా మంది ఇష్టపడుతుంటారు. నిర్మల్-ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దుగా ఉన్న సహ్యాద్రి పర్వతాలపై ప్రకృతి ఒడిలో సహజ సిద్ధంగా పెరిగిన పుట్టగొడుగులు లభ్యమయ్యాయి. సోమవారం క్షేత్ర పర్యటనకు వెళ్లిన సారంగాపూర్ ఉప అటవీ క్షేత్రాధికారి మహ్మద్ నజీర్‌ఖాన్ వాటిని గుర్తించారు. రొయ్య, కోడికూర, చీమ, తెల్ల, చెదల పుట్ట గొడుగులుగా స్థానికంగా వీటిని పిలుస్తుంటారు. టెర్మిటోమైసెస్ మైక్రోకార్పస్ శాస్త్రీయ నామం కలిగిన లయోఫిల్లాసియో కుటుంబానికి చెందిన ఇవి ఆకురాల్చే అడవులు, వెదురు మొదళ్లల్లో వద్ద పెరుగుతుంటాయని ఆయన తెలిపారు.

ఎస్టీపీపీ వో అండ్ ఎం నిర్వహణపై గందరగోళం!

జైపూర్, న్యూస్‌టుడే: జైపూర్ మండలం పెగడపల్లి సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం వోఅండ్‌ఎం(ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్) బాధ్యతలపై ఉత్కంఠ నెలకొనగా కార్మిక వర్గం గందరగోళానికి గురవుతోంది. ఎస్టీపీపీలో 600 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్ల వోఅండ్‌ఎం బాధ్యతలను 2021 జూన్‌లో పవర్‌మేక్ సంస్థ 7 సంవత్సరాలకు (రెండేళ్ల ఎక్స్‌టెన్షన్ కలుపుకొని) దక్కించుకోగా.. ఈఏడాది మేలో 5ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం అన్ని ఖర్చులు కలుపుకొని ప్రతి నెలా పవర్‌మేక్ సంస్థకు నిర్వహణ కింద సింగరేణి యాజమాన్యం రూ.7కోట్ల పైచిలుకు చెల్లిస్తోంది. మరో రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇంతకంటే తక్కువ ధరకు వోఅండ్‌ఎం బాధ్యతలు చేపట్టేందుకు ఇతర సంస్థలు ఆసక్తి చూపుతాయనే కోణంలో యాజమాన్యం కొన్నినెలల కిందట టెండర్లు పిలిచింది. కొన్ని సంస్థలు పోటీ పడగా ఇటీవల విడుదల చేసిన టెండర్‌లోనూ ఎల్-1గా పవర్‌మేక్ సంస్థ నిలిచింది. ప్రస్తుతం చెల్లించే ధర కంటే నూతన టెండర్ ద్వారా ఎక్కువ సొమ్ము చెల్లించాల్సి రావడంతో యాజమాన్యం ఆలోచనలో పడినట్లు సమాచారం. మూడు నెలల పొడిగింపుతో సోమవారం(ఆగస్టు 31) వరకే పవర్‌మేక్ నిర్వహణ బాధ్యతలు చేపట్టనుంది. సోమవారం కార్మికుల గేట్ పాస్‌ల గడువు పూర్తికావడంతో గందరగోళం నెలకొంది. టెండర్ గురించి సోమవారం సాయంత్రం వరకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేకపోగా.. కొన్ని కార్మిక సంఘాలకు వారం వరకు పాస్‌ల గడువు పొడిగించాలని మౌఖిక ఆదేశాలు అందినట్లు తెలిసింది. పాస్‌ల విషయంలో ఆందోళన చెందకుండా పాతవాటితోనే విధులకు హాజరు కావాలని పలు కార్మిక సంఘాలు సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని తెలియజేశాయి. ఈ విషయమై ఎస్టీపీపీ ఈడీ చిరంజీవిని వివరణ కోరగా... నిర్వహణ బాధ్యతలను పవర్‌మేక్ సంస్థకే అప్పగించామని, ప్రక్రియ రెండు వారాల కిందటే పూర్తయిందని చెప్పారు. గేట్‌పాస్‌ల విషయంలో కార్మికులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం

మారథాన్‌లో ఇందారం యువకుల ప్రతిభ

జైపూర్, న్యూస్‌టుడే : హైదరాబాద్ రన్నర్స్, ఎన్ఎండీసీ సంయుక్తంగా ఆదివారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో నిర్వహించిన మారథాన్-15వ ఎడిషన్‌లో ఇందారం యువకులు ప్రతిభ కనబరిచారు. 42.95 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌లో సంకటి సంతోష్, 21.95 కిలోమీటర్ల ఆఫ్ మారథాన్‌లో అరికె సంతోష్ ప్రతిభ చూపారు. కాగా వీరిద్దరు గతంలోనూ పలు మారథాన్‌లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.

మారథాన్‌లో ప్రతిభ చూపిన అరికె సంతోష్, సంకటి సంతోష్

మంచిర్యాలలో కేంద్రీకృత వంటశాల ప్రారంభం

విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్‌దీపక్, డీసీపీ భాస్కర్

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే : తెలంగాణ స్కూల్ బ్రేక్ ఫాస్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం కేంద్రీకృత వంటశాలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ప్రారంభించారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్, సింగరేణి భాగస్వామ్యంతో ఏర్పాటైన వంటశాలలో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని 691 ప్రభుత్వ పాఠశాలలు, 13 జూనియర్ కళాశాలలకు చెందిన 49,109 మంది విద్యార్థులకు రోజూ రుచికరమైన, పరిశుభ్రమైన అల్పాహారం ఆరంభమైంది. ఈ తయారీ విధానాన్ని ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్, సింగరేణి అధికారులు పర్యవేక్షించారు. అనంతరం పద్మనాయక కల్యాణ మండపంలో విద్యార్థులతో అతిథులు అల్పాహారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏ విద్యార్థి అర్ధాకలితో బడికి వెళ్లకూడదనేది ప్రజా ప్రభుత్వం సంకల్పమన్నారు. డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, సింగరేణి అధికారులు రాధాకృష్ణ, ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, ఛారిటబుల్ ప్రతినిధులు సత్య గౌరచంద్ర దాస, కాంతేయ దాస, నగర మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, తదితరులున్నారు.

EENADU eClassifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Nutula PetaRamreddy S/o. Nutula Bhojareddy (Oldname) R/o. H.No.3-77, Vill: Madhapur, Mdl: Soan, Dist. Nirmal. TS havechanged myname as Nutula Ramreddy S/o. Nuthula Bhoja Reddy (New name).

REAL ESTATE

బ్యాంక్ సీజ్ చేసిన ఓపెన్ ప్లాట్స్ మరియు ఇండివిద్యువల్ హౌసెస్ అమ్మకానికి కలవు. ఆసక్తి కలవారు సంప్రః 8886068456 (శ్యామ్).

JOBS

Staff Required For CCTV Cameras Installation & Servicing in Mancherial. Lorven I Zone CCTV Cameras. 94404 84878.

మంచిర్యాలలో త్వరలో ప్రారంభం కాబోతున్న షాపింగ్‌మాల్‌లో పని చేయుటకు సేల్స్‌బాయ్స్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. Cell: 83090 34069.

రాఘవ అసెట్ ఫైనాన్స్ ప్రై.లి.లో చేయుటకు అభ్యర్థులు కావలెను. బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్-11, జీ: 16K-18K. & షోరూం ఎగ్జిక్యూటివ్స్-03, జీ: 15 K. Locations: ఆదిలాబాద్, నిర్మల్, లక్షెట్టిపేట్, మంచిర్యాల, కాగజ్‌నగర్. Cont. 7337551744/705

శ్రీరామ్ అకాడమీకి ఇంటి వద్ద నుండి ప్రాజెక్టు వర్క్ చేయుటకు ఫోన్ ఉన్న వారు కావలెను. అ:10th, జీ:20k శిక్షణ రుసుము కలదు. సెల్: 8886977750.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 300/- Only
Colour Rs. 350/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
80087 09949
90005 66042

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుందాం

అమర వీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న వీర తెలంగాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, సభ్యులు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఆదివాసీ అమర వీరుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తామని వీర తెలంగాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంద్రవెల్లిలో అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, జాగో తెలంగాణ యాత్రకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామన్నారు. కుల, మత, రాజకీయాలను వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద, మధ్య తరగతి ప్రజలను రాజకీయాల్లోకి ఆహ్వానించడమే లక్ష్యమన్నారు. ఇంద్రవెల్లి నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల కిలోమీటర్ల వరకు కొనసాగుతుందన్నారు. పల్లెల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటామని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ముగింపు పలుకుతామన్నారు. అనంతరం కేస్లాపూర్ గ్రామానికి వెళ్లి ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజన, వివేక్, అమూల్య, సుమన్, సతీష్, దిలీప్, గురువయ్య, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

సీఈఓలుగా పదోన్నతి

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది మందికి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)లుగా పదోన్నతి లభించింది. ప్రస్తుతం డిప్యూటీ సీఈఓ హోదాలో ఉన్న వీరికి ఇక సీఈఓగా హోదా కల్పించనున్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈఓగా పనిచేస్తున్న ఆర్.లక్ష్మీనారాయణ, ఆదిలాబాద్ గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ)గా పనిచేస్తున్న రవీందర్‌రాథోడ్ పదోన్నతి పొందిన వారిలో ఉన్నారు.

తొలి మావోయిస్టు మహిళా నేత కన్నుమూత

రాధక్క

ఈటీవీ-ఆదిలాబాద్, న్యూస్‌టుడే, ఎదులాపురం: తెలంగాణ తొలి మావోయిస్టు ఆదివాసీ మహిళ, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న సతీమణి కుర్సెంజ్ మోతీబాయి అలియాస్ రాధక్క(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. మూడురోజుల కిందట ఆదిలాబాద్ రిమ్స్‌లో చేరిన ఆమె సోమవారం సాయంత్రం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆమె స్వస్థలం ఆదిలాబాద్ గ్రామీణ మండలం పిప్పల్‌ధరి. బాల్యం నుంచే ఆదివాసీ హక్కుల కోసం నినదించిన ఆమె 1984లో పీపుల్స్‌వార్‌లో చేరారు. దళసభ్యురాలి నుంచి రాష్ట్ర కమిటీ బాధ్యతల నిర్వహణ వరకు ఆమె ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. విప్లవోద్యమ కార్యకలాపాలు, కార్యక్రమాల అవసరాలరీత్యా పార్టీ ఆమెను 1998లో ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ చేసింది. అక్కడ ఆదివాసీలను సంఘటితం చేయటంలో చురుకైన పాత్ర పోషించారు. 2017లో అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి వెళ్తుండగా ఆమె ప్రయాణిస్తున్న వాహనం ఖమ్మం దగ్గర వెంటాడుతున్న పోలీసులను తప్పించే క్రమంలో బోల్తాపడింది. గాయాలతో బయటపడి పోలీసులకు పట్టుబడిన ఆమె నాలుగేళ్లపాటు జైలు జీవితం గడిపారు. ఆ తర్వాత ఆమెపై ఉన్న కేసులను కోర్టు కొట్టివేసింది. గతేడాది నవంబరులో చంద్రన్న ఉద్యమం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి రామగుండంలో ఉంటున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురవడంతో పిప్పల్‌ధరికి వచ్చిన ఆమె మూడురోజుల కిందట రిమ్స్‌లో చేరారు. మంగళవారం మధ్యాహ్నం లింగుగూడలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. ఆమె మృతిపై ప్రజాసంఘాల బాధ్యులు, వామపక్షవాదులు నివాళులర్పించారు.

గ్రామీణుల సేవల్లో ఐపీపీబీ

న్యూస్‌టుడే, భుక్తాపూర్:

పోటీ ప్రపంచంలో అన్ని బ్యాంకులకు దీటుగా మెరుగైన సేవలు అందించాలని భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో 2018లో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ)ను ప్రారంభించింది. బ్యాంకులు అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల వారికి సులభంగా బ్యాంకింగ్ సేవలు అందిస్తోంది. దేశంలోని ప్రముఖ కంపెనీలతో కలిసి ప్రమాద బీమా పాలసీలను ప్రవేశపెట్టింది. మంగళవారం తొమ్మిదో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా కథనం.

- జీరో బ్యాలెన్స్‌తో ఖాతా తెరవవచ్చు.
- బ్యాంకులో గరిష్ఠంగా రూ.2లక్షల వరకు బ్యాలెన్స్ ఉంచుకోవచ్చు.
- ఐపీపీబీ మొబైల్ యాప్ ద్వారా సులభంగా డబ్బులు పంపవచ్చు.
- ఐపీపీబీ మొబైల్ యాప్ ద్వారా కరెంటు, గ్యాస్, డీటీహెచ్, రీఛార్జ్‌లు చేసుకోవచ్చు.
- గ్యాస్ రాయితీ, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల డబ్బులు నేరుగా ఐపీపీబీ ఖాతాలో జమ అవుతుంది.

ఉమ్మడి జిల్లాలో వివరాలు

- ఐపీపీబీ ఖాతాలు : 6 లక్షలు
- ప్రమాద బీమా పాలసీలు : 50 వేలు
- ప్రమాద బీమా పాలసీ క్లెయిమ్‌లు : రూ.2 కోట్లు
- బాల ఆధార్ నమోదు : 10 వేలు
- ఆధార్ మొబైల్ నవీకరణ : 20 వేలు

తరోడ గ్రామానికి చెందిన లక్ష్మణ్ రూ.549తో ఆదిత్య బిర్లా ప్రమాద బీమా పాలసీ చేసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో ట్రాక్టరు బోల్తా పడి ఆయన మరణించారు. నామినీగా ఆయన భార్య భూమిబాయికి రూ.10 లక్షలు చెక్కును కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ఐపీపీబీ తపాలా సిబ్బంది, ఆదిత్య బిర్లా సిబ్బంది అందించారు.

అంతర్ జిల్లాల స్థాయి పోటీల్లో మనోళ్లకు కాంస్యం

కాంస్య పతకం సాధించిన ఉమ్మడి ఆదిలాబాద్ బాలికల జట్టు క్రీడాకారులు

రెబ్బెన, న్యూస్‌టుడే: మెదక్ జిల్లాలో గత నెల 28-30 వరకు జరిగిన అంతర్ జిల్లాల బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ బాలికల జట్టు కాంస్య పతకం సాధించింది. సెమీ ఫైనల్‌లో వరంగల్ జట్టుపై 35-33, 35-32 పాయింట్ల తేడాతో ఓడింది. మూడో స్థానంలో నిజామాబాద్ జట్టుపై 35-25, 35-28 స్కోర్ చేసి గెలుపొంది కాంస్య పతకాన్ని సాధించినట్లు ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతిలు తెలిపారు. పురుషుల జట్టు హైదరాబాద్‌పై ఓటమి పాలై నాలుగో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. పతకాన్ని సాధించిన జిల్లా జట్టును జిల్లా ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లు మహేందర్, భాస్కర్, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు అభినందించారు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
నిర్మల్: 97053 46693, భైంసా: 63099 94649 ఖానాపూర్: 96401 62091

? ఖానాపూర్ గ్రామీణం: మండలంలోని సుర్జాపూర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో నీటి లీకేజీ కారణంగా నీరు రహదారిపై పారుతోంది. -స్థానికులు
✓ లీకేజీని అరికట్టి రహదారిపైకి నీరు రాకుండా తగు చర్యలు తీసుకుంటాం. -పంచాయతీ కార్యదర్శి: విక్రమ్ రాజ్

మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం

'పుర అభివృద్ధిని కాదు.. మీ దోపిడీని అడ్డుకుంటున్నాం'

ఖానాపూర్, న్యూస్‌టుడే: ఖానాపూర్ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామని.. మున్సిపల్ చైర్‌పర్సన్ దోచుకుంటానంటే అడ్డుకుంటామని మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిన్నం సత్యం చెప్పారు. [illegible] దని అన్నారు. ఎన్నికల సమయంలో ఖానాపూర్ కూలీల కోసం వీబీజీ రాంజీ పనులు తీసుకొస్తామని భాజపా జిల్లా అధ్యక్షుడు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఖానాపూర్ అభివృద్ధికి కేంద్రం నుంచి, ఎంపీ కోటా నిధులు ఎన్ని తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కాళ్లు మొక్కైనా సరే పట్టణ అభివృద్ధికి నిధులు తీసుకొస్తామని అన్నారు. కౌన్సిలర్ నిమ్మల రమేష్, నాయకులు జమాల్, అమానుల్లా, షబ్బీర్‌పాషా, శంకర్, శ్యామ్, లాలు, శేషాద్రి, మడిగెల గంగాధర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పనులకు అనుమతించాలని వినతి

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని దిల్దార్‌నగర్ సమీప గోదావరి తీరంలో ఉన్న పురాతన అక్కకొండ శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ కోనేరు పునరుద్ధరణ పనులకు అనుమతినివ్వాలని కోరుతూ సోమవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బొబాడేకు వినతిపత్రం అందజేశారు. రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని కోనేరు పునరుద్ధరణకు నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో పనులు చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని ఆలయకమిటీ అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్, సభ్యులు వినతిపత్రంలో కోరారు.

ప్రజావాణిలో 4 ఫిర్యాదులు

ఖానాపూర్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఎంపీడీవో రాధారాథోడ్ అర్జీలు స్వీకరించారు. 4 ఫిర్యాదులు అందాయి. మస్కాపూర్ కేజీబీవీలో పీజీసీఆర్టీ నియామకాల్లో నిబంధనలు ఉల్లంఘించారని న్యాయవాది ఎస్.శ్రీనివాసన్ ఫిర్యాదు చేశారు. గోసంపల్లెలో రెవెన్యూ భూమి అంశంతో పాటు మీ సేవ కేంద్రం మంజూరు చేయాలని ఓ యువకుడు దరఖాస్తు చేసుకున్నాడు. తర్లపాడు సర్పంచి, అధికారులు తమకు గ్రామపంచాయతీ సభలు, సమావేశాలకు సమాచారం ఇవ్వడం లేదంటూ పలువురు వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ సుజాత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రితో బోధిస్తే మంచి ఫలితాలు

ఖానాపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు బోధనా అభ్యసన సామగ్రి ద్వారా సైన్స్ పాఠాలు బోధిస్తే సులభంగా అర్థమై, మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పీజీ హెచ్ఎం మమత అన్నారు. మండలంలోని సత్తనపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్ మండలాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు తమ పాఠశాల బోధనా పద్ధతులు, విద్యార్థుల ప్రస్తుత స్థాయి, వెనుకబడిన విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేకబోధనలపై చర్చించారు. రిసోర్స్ పర్సన్‌లు విజయ్‌కుమార్, సుష్మారాణి, నర్సయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శించి.. విధానాలు పరిశీలించి

భైంసా గ్రామీణం, న్యూస్‌టుడే: భైంసా మండలం వానల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ జిల్లా బృందం సభ్యులు సోమవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం), టీఎల్ఎమ్(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) విధానాలను పరిశీలించారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో చూడటం, ఆలోచించడం, చేయడంపై శ్రద్ధ చూపిస్తారని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. నోడల్ అధికారి ఎస్.ముత్తన్న, పి.శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయురాలు వసంత ఉపాధ్యాయులు ఎల్లన్న, శ్యామల ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

కుంటాల: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తహసీల్దార్ కమల్‌సింగ్ అన్నారు. మండలంలోని మెదన్‌పూర్, రాజాపూర్ తండా, అంబుగాం గ్రామాలను ప్రభుత్వం రెండో విడత భూముల రీ సర్వేకు ఎంపిక చేయగా.. సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రీ సర్వేలో ముందుగా గ్రామాల సరిహద్దులను, గ్రామకంఠం భూములను గుర్తిస్తామన్నారు. డీజీపీఎస్ సాంకేతికతను ఉపయోగించి సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో పొందుపరిచి భూ భారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. సర్పంచులు కార్యం పద్మ, కట్ట రవి, జాదవ్ శివాజీ, ఆర్ఐ అడెల్లు, జీపీఓ భోజన్న, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్ర పేరిట రూ.11 లక్షల కాజేత

ఆదిలాబాద్ నేర విభాగం: హజ్ యాత్ర పేరిట రూ.11 లక్షలు కాజేసిన ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ బి.సునిల్‌కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కలగూడకు చెందిన షేక్ సద్దాం తన స్నేహితుడితో కలిసి హజ్ యాత్ర-2026కు వెళ్లటానికి ఏజెంట్లను సంప్రదించారు. ట్రావెల్ ఏజెంట్లు నిర్మల్ జిల్లా తిమ్మాపూర్‌కు చెందిన ముదాసిర్ అహ్మద్, మొహ్మద్ యూనూస్ షేక్‌తో రూ.42 లక్షలకు ఒప్పందం చేసుకొని చెల్లించారు. హజ్ యాత్ర సమయం సమీపిస్తున్నా టికెట్లు రాకపోవటంతో బాధితులు నేరుగా గోల్డెన్ ట్రావెల్స్‌ను సంప్రదించగా ఏజెంట్లు రూ.11లక్షలు చెల్లించలేదని తెలిసింది. బాధితులు ఈ మేరకు సర్దుబాటు చేసుకొని ట్రావెల్స్‌కు డబ్బులు చెల్లించి హజ్ యాత్ర పూర్తి చేసుకున్నారు. యాత్ర అనంతరం తిరిగి వచ్చాక డబ్బుల గురించి ఏజెంట్లను ప్రశ్నిస్తే వారు వాయిదాలు వేస్తూ వస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మోసం కేసులో నిందితుడు ముదాసిర్ అహ్మద్‌ను అరెస్టు చేశామన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

దొంగతనం కేసులో ఇద్దరికి జైలు శిక్ష

తానూరు(భైంసా), న్యూస్‌టుడే : చోరీ కేసులో ఇద్దరు నిందితులకు సోమవారం జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ కోర్టు ఏడాది సాధారణ కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు. ముథోల్ మండల కేంద్రానికి చెందిన అబిద్ అహ్మద్, సయ్యద్ జీషాన్ కలిసి 2023లో తానూరు మండలంలోని హంగిర్గ- ఎల్వి గ్రామాల మధ్య 33కేవీ విద్యుత్తు తీగల దొంగతనానికి పాల్పడినట్లు విద్యుత్తు శాఖ ఏఈ జాదవ్ ప్రదీప్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీవాణి సాక్ష్యాధారాలను పరిశీలించారు. నేరం రుజువు కావడంతో అబిద్ అహ్మద్, సయ్యద్ జీషాన్‌లను దోషులుగా గుర్తించి, ఏడాది జైలుశిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు మేకల మృతి

సోన్, న్యూస్‌టుడే: సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామానికి చెందిన కోడూరు దేవన్న సోమవారం తన మేకల మందను మేతకు సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు నియంత్రికకు రెండు మేకలు తాకడంతో మృత్యువాత పడ్డాయి.

ప్రమాదకరంగా నియంత్రిక..

నర్సాపూర్ మండలంలోని గుండంపల్లి ఎక్స్ రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రిక ఎత్తు పెంచడానికి సిమెంటు గద్దెను ఏర్పాటు చేసిన దానిని ఇప్పటి వరకు బిగించలేదు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నర్సాపూర్ (జి)

తాగునీరు వృథా

ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ నుంచి బీర్నంది వెళ్లే దారి మార్గమధ్యలో ఓ చోట మిషన్ భగీరథ పైపులైను వాల్వు వద్ద నీరు అధిక మొత్తంలో వృథాగా పోతోంది. ప్రజలకు మంచి నీటిని అందించే ఈ నీరు వృథాగా పోతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు, ఆ దారి నుంచి వెళ్లే వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఖానాపూర్ గ్రామీణం

చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

తానూరు(భైంసా), న్యూస్‌టుడే : పండగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఏఎస్పీ సాయికిరణ్ అన్నారు. సోమవారం వేకువజామున మండలంలోని కోలూరులో పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 64 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలు, రెండు కార్లు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతలు, రహదారి నిబంధనలు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడంపై అవగాహన కల్పించారు. సీఐ రవీందర్‌నాయక్, ఎస్సైలు షేక్ జుబేర్, బి.పెర్సిస్, ప్రదీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోలూరులో మాట్లాడుతున్న ఏఎస్పీ సాయికిరణ్

కేజీబీవీలో నమూనా ఎన్నికలు

కుంటాల, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరు కస్తూర్బా పాఠశాలలో సోమవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులే ఓటర్లుగా, ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల లీడర్ షిప్‌లో భాగంగా పలువురు విద్యార్థులు బరిలో నిలిచారు. విద్యార్థులు ఓటర్లుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి విజేతలను ప్రకటించారు. అత్యధిక ఓటు సాధించి ప్రథమ స్థానంలో కల్యాణి, ద్వితీయ స్థానంలో సంజన, తృతీయ స్థానంలో సింధూజ నిలిచారు. ఎస్‌వో సువర్ణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వినతులు అందించి.. సమస్యలు వివరించి..

నిర్మల్, న్యూస్‌టుడే : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు అధికారులకు వినతులు అందించారు. అర్జీలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్ వాటిని సంబంధిత అధికారులకు అందించి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలు విద్య, వైద్యం, పింఛన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటిపై అర్జీలు అందజేశారు. డీఆర్వో రాథోడ్ రమేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్

● కబ్జాలకు గురవుతున్న పట్టించుకోరా..

మేము లోకేశ్వరం మండలం గడ్చాంద గ్రామ రైతులం. మా గ్రామంలో ఎస్సారెస్పీ భూములు కబ్జాలకు గురవుతున్న విషయం ప్రజావాణిలో పలుమార్లు విన్నవించాం. అధికారులు స్పందించకపోవడంతో ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

● న్యాయం చేయండి..

సారంగాపూర్ మండలం రాణాపూర్ గ్రామస్థులం. మా గ్రామంలోని శ్రీజగదాంబ సేవాలాల్ మందిరంలో 1 ఆగస్టు 2024 గ్రామ కార్యదర్శి, ప్రజలు, ప్రత్యేక అధికారి సమక్షంలో అన్నుకుమార్‌ను అర్చకుడిగా నియమించుకున్నాం. ఇప్పటివరకు ఆయన సొంత డబ్బులతోనే దూపదీప సేవలు అందిస్తున్నారు. అంతకు ముందు ఇదే మందిరంలో రాథోడ్ కనిరాం అనే వ్యక్తి అర్చకుడిగా పేరు రాయించుకుని మూడేళ్ల పాటు ప్రతి నెలా ప్రభుత్వ ప్రోత్సాహక నిధులు తీసుకున్నారు. ఈ ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నాం.

● విద్యార్థులు నష్టపోతున్నారు..

మాది కడెం మండలం పాత మద్దిపడగ గ్రామం. గతంలో 34మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో సర్పంచి, ఉప సర్పంచి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల సహకారంతో సంఖ్యను 62కు పెంచాం. పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు మృతి చెందడంతో ఆయన స్థానంలో ఇతరులను నియమించాలని విద్యా సంవత్సరం నుంచి విన్నవించాం. వెంటనే ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించాలి.

● సహకార ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలి

మేమంతా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న రైతులం. సహకార పాలకవర్గాలకు నామినేషన్ పద్ధతి ద్వారా నేరుగా ఎన్నికలు నిర్వహించాలి. పీఏసీఎస్‌ల పాలకవర్గాలను ఇప్పటికే రెండుసార్లు పొడగించారు. పీఏసీఎస్‌లకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరుతున్నాం.

● చర్యలు తీసుకోవాలి..

సారంగాపూర్ మండలం ధని గ్రామంలో అభివృద్ధి, ఉపాధి పనులు జోరుగా సాగుతున్నాయి. కొంత మంది పనులను అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. నర్సరీల నుంచి మొక్కలు తీసుకెళ్లిన తర్వాత అక్కడున్న ఖాళీ సంచులు ఫొటోలు తీసి నర్సరీ నిర్వహణ సరిగా లేదని, మొక్కలు ఎండిపోతున్నాయని అధికారులకు ఫిర్యాదులు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నాం.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

బాసర(ముథోల్), న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండలంలోని దొండపూర్‌లో రూ.30 లక్షల నిధులతో నిర్మించనున్న కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ చేశారు. కిర్గుల్(బి)లో రూ.45 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, గ్రామ పంచాయతీ భవనం, సీసీ రహదారి, మురుగు కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అనంతరం బాసరలోని పాపహరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దొండపూర్‌లో కల్యాణ మండప నిర్మాణం కోసం భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

బదిలీలు, ఉద్యోగ విరమణలు సహజం

నిర్మల్, న్యూస్‌టుడే : ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు, ఉద్యోగ విరమణలు సహజమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ వీడ్కోలు, ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బాలిక్ అహ్మద్, భూ కొలతల శాఖ ఏడీ నరసింహమూర్తి సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి అధికారి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్‌కుమార్, డీఆర్వో రాథోడ్ రమేశ్, ఆర్డీవో దేవిదాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసర్వే కోసం గ్రామాల ఎంపిక

ముథోల్, న్యూస్‌టుడే: భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూసర్వే కోసం మండలంలోని జలాల్పూర్, గుడూరు, గోవింద్‌పూర్ గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో సోమవారం గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన అనుబంధ గ్రామాలైన కారేగాం, ఎడ్‌బిడ్, వెంకటపూర్ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ.. ఈ సర్వేతో భూ సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.

పరుగులో విజయం.. వైద్యుడికి సత్కారం

ఖానాపూర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన 15 ఎడిషన్ ఎన్ఎండీసీ అంతర్జాతీయ మారథాన్‌లో 4.50 నిమిషాల్లో 42.2 కిలోమీటర్ల పరుగులు తీసి విజయం సాధించిన ప్రైవేటు వైద్యులు డా.కిరణ్‌కుమార్‌ను చిరుత యూత్ సభ్యులు సోమవారం శాలువాతో సత్కరించారు. రాజుయాదవ్, సుధీర్‌కుమార్, విపిన్‌సింగ్, రాజు, కిరణ్, భూషణ్, ఇర్ఫాన్, శ్రీకాంత్, చెర్రీ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఖర్గేను అవమానించిన వారిపై చర్యకు డిమాండ్

ఎస్సై బిట్ల పెర్సిస్‌కు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గేను అవమానించేలా 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని నిరసిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు పట్టణ సీఐ సమ్మయ్యకు, ఎస్టీ విభాగం అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ విభాగం నాయకులు గణేష్, రాజు, శంకర్, రవి, రాహుల్, హరీశ్‌లు డిమాండ్ చేశారు.

ముథోల్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్సీ సెల్ ముథోల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు విశ్వంబర్ అన్నారు. కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, కార్యదర్శి బషీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

కుంటాల, న్యూస్‌టుడే: పటిష్ఠ ప్రణాళికతో నిర్ణీత సమయంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటల్లో తెగుళ్లను నివారించవచ్చని రాష్ట్ర వ్యవసాయ కృషి కేంద్రం నిర్మల్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. మండలంలోని అందకూర్ శివారు పత్తి చేనులో గులాబీ రెక్కల పురుగు, అలాగే కల్లూరు పొలిమేర ఆయిల్ పామ్ క్షేత్రంలో కొమ్ము పురుగు ఉద్ధృతిని తెలుసుకునేందుకు సోమవారం లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేశారు.

నూతన జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్

పీఆర్సీ సాధించే వరకు ఉద్యమం

నిర్మల్, న్యూస్‌టుడే : 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ సాధించే వరకు ఉద్యమిస్తామని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ అన్నారు. నిర్మల్‌లో నిర్వహించిన జిల్లా సంఘం ఎన్నిక కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమస్యల సాధన కోసం మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

జిల్లా నూతన జిల్లా కార్యవర్గం..

జిల్లా అధ్యక్షుడిగా బి.వి.రమణారావు, ప్రధాన కార్యదర్శిగా తోట నరేంద్రబాబు, అసోసియేట్ అధ్యక్షులుగా కె.భూమరెడ్డి, వి.గణేశ్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా సీహెచ్.వందన, సీహెచ్.సుజాత, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్, జి.పుండలిక్, జె.శేఖర్, ఎస్.శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్ అహెద్, మహిళా ఉపాధ్యక్షులుగా డి.కవిత, ఎల్.సుమిత, కార్యదర్శులుగా చంద్రశేఖర్, ఎస్.రాజశేఖర్, ఎన్.ధనుంజయ్, ఆర్.నాగేశ్వర్‌రావు, ఎ.శ్రీనివాస్‌రావు, మహిళా కార్యదర్శులుగా ఎల్.హేమలత, ఎస్.గీతారాణి ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

■ ప్రహరీ నిర్మించాలని వినతి

భైంసా: ముథోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేక రక్షణ లేకుండా పోయిందని ఏబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.పరమేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

■ పదోన్నతి పొందిన ఏఈకి సత్కారం

ఖానాపూర్: ఖానాపూర్ పీఆర్ ఏఈగా పనిచేసిన సూర్యతేజగౌడ్ డీఈగా పదోన్నతి పొందిన సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పీఆర్ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. సంఘం అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, సర్పంచి చింతల మల్లేష్, నాయకులు నరేష్, తిరుపతి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

■ సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

దస్తూరాబాద్: సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సాయికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని దేవునిగూడెం గ్రామంలో 'నిర్మల్ పోలీస్-మీపోలీస్' కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలు, సీసీ కెమెరాల అవసరాలపై అవగాహన కల్పించారు. సర్పంచి ఎండపెల్లి గంగన్న, మాజీసర్పంచి అంజన్న, ఉప సర్పంచి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

■ 'న్యాయం చేయాలని అడిగినందుకు కేసులా'

కడెం: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను అవమానించేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని అడిగినందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేసులు పెట్టడం విచారకరమని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం కడెంలో విలేకరులతో మాట్లాడుతూ.. భాజపా ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతోందని, న్యాయం కోసం ప్రశ్నిస్తే కేసులేంటని ప్రశ్నించారు.

■ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

బాసర(ముథోల్): బాసర మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి దయాల లక్ష్మణ్‌రావు సోమవారం రాజీనామా చేసినట్లు బాసర సర్పంచి వెంకటేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం పని చేస్తానని చెప్పినట్లు వివరించారు.

■ బీడీ, సిగార్ రాష్ట్ర అధ్యక్షుడిగా గోపాలస్వామి

సిద్దిపేట అర్బన్: తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కాముని గోపాలస్వామి ఎన్నికయ్యారు. సిద్దిపేటలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర మహాసభలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమ, కోశాధికారిగా బాలమణి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, భాస్కర్, పద్మ, మోహన్, పుష్ప, చౌదరి, కార్యదర్శులుగా శోభ, సత్యం, రాజు, సులోచన, రాష్ట్ర కమిటీ సభ్యులుగా అంజయ్య, భాస్కర్, శ్యామల, లావణ్య, లహరి, గణేశ్ ఎన్నికయ్యారు.

■ దుకాణాలు తనిఖీ

నిర్మల్: జిల్లా కేంద్రంలోని విక్రయ కేంద్రాలైన స్వీట్ హౌజ్, బేకరీలు, సూపర్ మార్కెట్లు, ఇతర దుకాణాలను సోమవారం మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా దుకాణాల్లోని సింగిల్ యూజ్ కవర్లను స్వాధీనం చేసుకుని దుకాణాదారులకు రూ.7,500 జరిమానా విధించారు. కమిషనర్ రవిబాబు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

■ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నిర్మల్: రాష్ట్రంలోని దాదాపు 30లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐకాస జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారు.

■ ప్రజావాణిని వినియోగించుకోండి

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పుష్పలత అన్నారు. మొత్తం 18 దరఖాస్తులు వచ్చాయన్నారు.

■ భారాస సమరభేరికి భారీగా తరలిరావాలి

ఖానాపూర్: 'కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు-వెయ్యి రోజుల విఫల పాలన' పేరుతో ఖానాపూర్ పట్టణంలో ఈ నెల 2న నిర్వహించనున్న భారాస సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూక్య జాన్సన్‌నాయక్ కోరారు. భారాస శ్రేణులు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, యువత, మహిళలు, రైతులు ప్రజలు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

■ డిజిటల్ తెర అందజేత

తానూరు(భైంసా): మండలంలోని హంగిర్గ పాఠశాలలో 2007-2012లో 5వ తరగతి దాకా చదువుకున్న పూర్వ విద్యార్థి శీతల్కర్ అరవింద్ సోమవారం రూ.15వేల విలువైన డిజిటల్ తెరను ఎంఈవో బాశెట్టి నరేందర్ చేతుల మీదుగా పాఠశాలకు బహూకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు



(c) eenadu